## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతి ధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినవి. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు – " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులను కుదిపివేస్తాయి. సంపూర్ణ విశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించే కళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక–ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే రాస్తూ వచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభమువద్దు, నష్టమువద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తి వ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.


*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (01334)260602/2460866, 2461955, 2460309*
*Phones: (0133) 2460866 E-mail :*
*shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*


మహాపూర్ణాహుతి పుస్తకమాల - 10

# నూతన సృష్టికి మహాకాలుని ప్రణాళిక



పండిత శ్రీరామశర్మ ఆచార్య

సజ్జనులను సంఘటిత పరచుటలోనూ,
అవినీతి పోరాటంలోనూ, నవనిర్మాణ గతి విధులలోనూ
పూర్తి ఆసక్తిని కలిగి వుంటాము

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 10

# నూతన సృష్టికి మహాకాలుని ప్రణాళిక


హిందీ మూలరచన :

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట

**పండిత శ్రీరామశర్మ ఆచార్య**

అనువాదము :

**డి.వి.ఆర్.మూర్తి**, చీరాల



ముద్రణ

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,

హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


| | |
|---|---|
| 1. అనౌచిత్యం - ప్రతీకారం | 1 |
| 2. దండన - ప్రేమ రెండూ | 6 |
| 3. యుగసంధి యొక్క రాబోయే రోజులు | 11 |
| 4. బుద్ధిసంగత ప్రతిపాదనల స్వీకరణ | 16 |
| 5. ప్రగతి దిశగా ముందడుగు | 21 |
| 6. ప్రస్తుత సమస్యలు పరిష్కరింపబడి తీరతాయి | 26 |
| 7. యుగాంతర చేతనా కాంతి - విస్తరణ | 31 |
| 8. రాబోయే రోజులలో చేయవలసినది | 35 |
| 9. యుగ-అవతరణ ప్రక్రియ | 39 |


## సంక్షిప్త సారం


అశుభ సమయాలు ప్రపంచ చరిత్రలో అనేకసార్లు వస్తూ వచ్చాయి. అయితే అనౌచిత్యాన్ని పరిధి దాటి రానివ్వరాదనేది సృష్టికర్త నియమం. దుర్మార్గులు తమ గతివిధులను వదిలిపెట్టనపుడు, పీడితులు వారిని ఆపడానికి సంసిద్ధులు కానపుడు సృష్టికర్త ఆక్రోశం బయటపడుతుంది. 'యదా యదా హి ధర్మస్య' అన్న ప్రతిజ్ఞకు సృష్టికర్త బద్ధుడై ఉంటాడు.

యుగసంధి యొక్క పది సంవత్సరాలలో ఇది, ప్రసవవేదన లాంటి స్థితి. ప్రసవకాలంలో ఒకవైపు గర్భిణి స్త్రీ సహించరాని కష్టాన్ని భరిస్తూ ఉంటే మరోవైపు సంతానప్రాప్తి అనే సుందర భావనలు కూడ మనసులోనే పులకింతను ఉత్పన్నం చేస్తూ ఉంటుంది. ఈ సంధికాలంలో మనిషి శాంతి, సౌజన్యాల మార్గంలో వెళ్ళడం నేర్చుకొని, కర్మఫల సునిశ్చిత ప్రక్రియను అవగతం చేసుకొని, ఏది చేయాలో అది చేసుకొంటూ, బుద్ధిమంతులు నడిచే మార్గంలో నడవాలి.

శాంతికుంజ్ నుండి ఆవిర్భవించిన ఒక చిన్న ప్రవాహం నవయుగానికి అనుగుణంగా శిక్షణ వ్యవస్థను తయారుచేసింది. దాని వనరులను చూస్తే ఇది అసాధ్యమైనదే. లోక నమ్మకాలలో అసాధారణ పరివర్తనను తీసుకురాగలిగే ఒక సిద్ధాంతశైలిని, తర్క ప్రక్రియను శాంతికుంజ్ అందించింది.

ఈ రోజులలో మానవ శరీరంలో ప్రతిభావంతులైన దేవదూతలు బయల్పడబోతున్నారు. లోకమానసాన్ని సంస్కరించి వారు నవయుగ ఆగమనాన్ని సునిశ్చితం చేస్తారు. ఖచ్చితంగా గొప్ప యశస్సు పొందుతారు.

**యుగశక్తి గాయత్రి**

**వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక**

సం॥ చందా : రూ. 90/- లు 3 సం॥లకు : రూ 250/-లు
10సం॥లకు : రూ. 750/-లు ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

**గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com



## 1. అనౌచిత్యం - ప్రతీకారం

అప్పుడప్పుడు అంటువ్యాధులలాగా అనాచారాలు కూడా తీవ్రగతిలో విజృంభించి వాటంతట అవే పాకే తీగలాగా అల్లుకుపోయే సమయం వస్తూ ఉంటుంది. సొంతవేర్లు లేకపోయినా అమర తీగ విస్తరిస్తూ చూస్తూచూస్తూనే వృక్షమంతా వ్యాపిస్తుంది. వనస్పతుల మీద అంటుకునే క్రిములు కూడా ఎవరి సహాయం లేకుండానే తమ వంశాన్ని వృద్ధి చేసుకుంటూ ఉంటాయి. వనస్పతులను నాశనం చేస్తూ ఉంటాయి.

దుష్టచింతన, భ్రష్టాచారాలు ఈ రోజులలో ఒక ప్రచలనగా తయారయ్యాయి. భూమి యొక్క గురుత్వాకర్షణశక్తి ప్రతి వస్తువునూ క్రిందికి లాగుతూ ఉంటుంది. నీళ్ళు కూడా అప్రయత్నంగా పల్లంలోకి ప్రవహిస్తాయి. దుష్టత్వ పరిస్థితి కూడా ఇలాంటిదే. అది పతనం, పరాభవదిశనే పట్టుకుంటుంది. కానీ ఎవరినైన ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అసాధారణ, కష్టసాధ్యమైన శ్రమ కావాలి.

ఉదాహరణకు రావణుడు జన్మించింది ఒంటరిగానే. అతని పిల్లలు, మనవళ్ళే కాక వంశస్థులు, ప్రజలు కూడా అదే రీతిని-నీతిని పుణికి పుచ్చుకొన్నారు. సర్వత్రా అనాచారం వ్యాపించింది. కంసుడు, జరాసంధుడు, వృత్తాసురుడు, మహిషాసురుడు మొదలైన వారుకూడా తమ కాలంలో ఇలాంటి అనాచార విస్తరణ కార్యక్రమాన్నే సొంతం

చేసుకున్నారు. అనాచారాలు అన్నివైపులా ఆధిక్యాన్ని ప్రదర్శించాయి.

అలాంటి అశుభ సమయాలు ప్రపంచ చరిత్రలో అనేకసార్లు వచ్చాయి. అయితే సృష్టికర్త నియమం ఏమిటంటే అనౌచిత్యాన్ని పరిధిని దాటి రానివ్వడు. చిన్నపిల్లలు చేసే తప్పులు వారి పరిధిలో ఉన్నంతవరకు తల్లిదండ్రులు క్షమిస్తూ ఉంటారు. అయితే క్రమశిక్షణ ఉల్లంఘించి అవాంఛనీయ పనులు చేయడం మొదలుపెడితే చెంపదెబ్బలు వేయడం, చెవి మెలిపెట్టడం లాంటి ప్రతీకారాలు కూడా చేస్తారు. అలా జరుగకపోతే ఉద్దండత పెరిగిపోయి సృష్టివ్యవస్థ అంతా అతలాకుతలం అవుతుంది.

గత రెండువేల సంవత్సరాలలో అవినీతి, అనాచారాలు తమ అన్ని పరిధులను దాటి క్రమశిక్షణను ఉల్లంఘించాయి. సమర్థులు అసమర్థులను అన్ని విధాల బాధ పెడుతున్నారు. సామంతవాదం అనే పేరుగల ఈ యుగాన్నే అంధకారయుగంగా చెబుతూ వచ్చారు. సమర్థులైనవారు గర్వంతో తమ సంయుక్తశక్తిని దురుపయోగం చేయడంలో ఎటువంటి లోపాన్నీ చూపలేదు. ఈ పరిస్థితులలో పీడితులు కూడా మానవీయ మర్యాదలకు అనుగుణంగా చేయదలచిన ఎటువంటి ప్రతిఘటన చేయలేదు. కష్టాలను భరించాలంటే ఇతరులది కాక, తన రక్తాన్ని ప్రవహింపజేయగలగటం - ఆపదల నుండి బయటపడడానికి మనిషి యొక్క ఈ శాశ్వత సామర్థ్యమే అతని ప్రత్యేకతగా ఉంది. వాస్తవానికి మనిషి ఎలాంటి మట్టితో తయారయ్యాడంటే అవినీతిపై విజయం సాధించినా



సాధించలేకపోయినా, దానితో కనీసం పోరాటమైనా చేయగలడు. అవినీతిని నిరాటంకంగా కొనసాగనివ్వడం లేదా దానిని సహిస్తూ ఉండే బదులు దానితో పోరాడుతూ మానవీయ గౌరవాన్ని జాగృతం చేయడం కూడ అవసరం.

దుర్మార్గులు తమ దుర్మార్గాన్ని వదలనపుడు, పీడితులు పిరికితనం, భయంతో పోరాట పటిమను చూపించనపుడు సృష్టిని సృష్టించిన సృష్టికర్తకు నచ్చదు. అపుడు సృష్టికర్తకు ఆక్రోశం వస్తుంది. సృష్టిలో దుర్మార్గం అయితే ఉన్నది. దానితో పాటు పీడితులు జయాపజయాలను ఆలోచించకుండా ప్రతీకారానికి, నిరోధించడానికి సిద్ధంగా ఉండాలనే విధానం కూడా ఉన్నది. దయ, క్షమల పేరుతో దుర్మార్గాన్ని పెంచుకుంటూ పోవడం ఎప్పుడూ అవాంఛనీయమే. దుర్మార్గంతో పోరాడడం అనేది మానవీయ గొప్పదనాన్ని సూచిస్తుంది.

రెండువైపుల నుండి తప్పు జరుగుతూ ఉంటే తన వ్యవస్థ దిగజారుడుతనం చూస్తే సృష్టికర్తకు కోపం వస్తుంది. మనిషి చేయలేని పనిని స్వయంగా తనే చేయడానికి సిద్ధపడతాడు. దీనినే అవతార పరంపర అంటారు. సృష్టికర్త కళ్ళాలను తన చేతిలోనికి తీసుకొని సృష్టిని సమతుల్యంగా చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. "యదా యదాహి ధర్మస్య." అనే ప్రతిజ్ఞకు ఆయన బద్ధుడుగానే ఉంటాడు. ఆయా సమయాలలో తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాడు కూడా.

ఈ కాలం "ప్రగతి యుగం"గా పిలువబడుతోంది. జ్ఞాన విజ్ఞానం అసాధారణంగా వృద్ధి చెందింది. దానితోపాటు సుఖసాధనాలు కూడా

ఆశ్చర్యకరంగా వృద్ధి చెందాయి. ప్రాచీన కాలంలో ఇన్ని సాధనాలు లేవు. అయినా ప్రజలంతా సుఖశాంతులతో నవ్వుతూ నవ్విస్తూ జీవితాన్ని గడిపేవారు. కాని ఇప్పుడు సుఖసాధనాలు ఎంతో ఎక్కువగా ఉన్నా కూడా ప్రతివ్యక్తీ దిగులుగా, ఉద్విగ్నతతో ఆపదలలో ఉన్నట్టు కనబడుతున్నాడు. దీనికి కారణం వస్తువుల కొరత కాదు. లభించిన వాటిని సద్వినియోగం చేసుకోకపోవడమే. చేతికి అందిన వాటిని శ్రేష్ఠమైన మార్గంలో సద్వినియోగం చేసుకోవటంలోనే తెలివి తేటతెల్లమవుతుంది. మనిషి అవసరాలు పరిమితం. ఉత్పాదకశక్తి అసాధారణం. అయినా కూడా అధికశాతం ప్రజలను దుఃఖితులుగా, ఆపదల మధ్య ఉద్విగ్నులుగా చూస్తున్నాము. ఇదే ఈనాటి అతిపెద్ద చిక్కుముడి. దీనికే సమాధానం వెదకాలి లేదా సంపదతో పాటు ప్రజల ఆపదలు కూడా పెరుగుతూనే ఉంటాయి.

జ్ఞాన విజ్ఞాన సద్వినియోగం దానిని నిజాయితీతో నియోగించడంపై ఆధారపడి ఉంది. సద్వినియోగం వలన ప్రతి వస్తువును సుఖమయంగా, శ్రేయస్కరంగా తయారవుతుంది. దుర్బుద్ధితో వస్తువులను దుర్వినియోగం చేస్తే దాని దుష్పరిణామాన్ని అనుభవించక తప్పదు. మనిషి శ్రమిస్తూ కూడా అసంతృప్తితో, కొరతతో దీన-హీన స్థితిలో పడి ఉంటాడు. ప్రస్తుతం ఇదే జరుగుతోంది. వస్తువుల కొరత లేదు. వాటి దురుపయోగమే జనాన్ని ప్రతి విషయంలోను కలవరపెడుతున్నాయి. ఈ మూల కారణాన్ని తొలగించకపోతే సమస్యలు తీరవు. నిరంతరం అందరూ కలత చెందుతూ



ఉండవలసిందే.

మనిషికి తన అవసరాలకు మించి ఎంత ఎక్కువ సామర్థ్యం లభించిందంటే, ఆ సామర్థ్యంతో తన నిజ అవసరాలేకాక తన కుటుంబం, తనవారు మరియు తన పరిధిలోని అందరి అవసరాలను తీర్చగలడు. అయినా కూడా అంతా వ్యతిరేకంగా జరుగుతోంది. అందరినీ దుఃఖిస్తూ, దుఃఖాన్నివ్వడం చూస్తున్నాము. దీనికి కారణం ఒకటే – లభించిన వాటిని దుర్వినియోగం చేయడమే. ప్రతి ఒక్కరికి సమయం, శ్రమ, మనోయోగం మొదలైన వాటి సహాయంతో ఏదైనా చేయగల సామర్థ్యం ఉంది. అయినా ఇతరులకు సహాయం చేయడం అలా ఉంచితే, తన సొంత అవసరాలను కూడా నెరవేర్చుకోలేకపోతున్నాడు. ఇది ఆశ్చర్యపడవలసిన విషయం.

భగవంతుడు సౌజన్యం పట్ల దయను వర్షింపజేస్తారు. అదే విధంగా పొగరుబోతుతనం పట్ల కఠినంగా కూడా వ్యవహరిస్తాడు. గత రెండువేల సంవత్సరాలుగా ప్రతి రంగంలోను ఈ పొగరుబోతుతనమే రాజ్యం చేస్తూ వచ్చింది. అవసరానికి మించినది హస్తగతం కావడంతో దుర్మార్గం, భయంకర రూపు దాల్చింది. కట్టుబాట్లు, శక్తులు హద్దులు దాటాయి. ఏదీ చేయకూడదో అదే చేయడం మొదలుపెట్టారు. ఇలాంటి దశలో తిట్లు, దూషణలతో పని జరగలేదు. అందుకే సృష్టికర్త పొగరుబోతులతో వ్యవహరించవలసిన ప్రతీకార నీతిని ఆశ్రయించాడు.

## 2. దండన - ప్రేమ రెండూ

శక్తుల సద్వినియోగం మంచివారి వల్లనే సాధ్యమవుతుంది. దుర్జనులు వాటిని దుర్వినియోగమే చేస్తారు. గడచిన కాలంలో జ్ఞానవిజ్ఞానాల ద్వారా లభించిన ప్రయోజనాలను అనర్థకార్యాలలోనే ఉపయోగించబడ్డాయి. విజ్ఞానం ద్వారా యుద్ధోన్మాదాన్ని తీర్చుకొనే సాధనాలు జోడించబడ్డాయి. పారిశ్రామికీకరణ అనేది ఎంత త్వరగా ఎంత ఎక్కువ వీలైతే అంత ధనాన్ని సంపాదించడమే ధ్యేయంగా జరిగింది. బుద్ధిని మోసం – దగా కోరు విధానాలలోనే వినియోగించారు. బలహీనుల శోషణకే శక్తిని వినియోగించారు. సంక్షిప్తంగా చెప్పాలంటే లభించిన వాటిని అత్యంత సరళమైనవి, సహజమైనవిగా భావించి, ఎటువంటి సంకోచమూ లేకుండా వినియోగించారు. నియామకసత్తా యొక్క ఆక్రోశము, కష్ట పరిస్థితులు ఏర్పరుస్తుందనే భయమును మర్చిపోయాము.

విజ్ఞానం ద్వారా లభిస్తున్న సామర్థ్యం కూడా ఈ విధంగానే వినియోగించబడుతూ వచ్చింది. ప్రతిఫలంగా ఏది జరగాలో అదే జరిగింది. అంతటా కాలుష్యం కమ్ముకుంది. శక్తిశాలురు నిర్భయంగా దుర్మార్గం చేయడం మొదలుపెట్టారు. అర్హత హద్దులు మరచిపోయారు. ఇవే చాతుర్యం అనే పేరుతో ఈనాడు మనకు లభిస్తున్న ప్రయోజనాలు. ఏ రీతిని, నీతిని ఎక్కువ మంది ఆచరిస్తారో అది ఒక సాంప్రదాయంగా తయారవుతుంది. వ్యావహారిక రూపం దాల్చుకుంటుంది. ఈనాటి



వ్యవహార వాడుక ఇదే. మోసం, దుర్మార్గం నిరంకుశంగా ప్రయోగింపబడుతున్నాయి. నియామకసత్తా యొక్క ఆక్రోశము, కష్ట పరిస్థితులు ఏర్పరుస్తుందనే భయమనే అంకుశాన్ని మర్చిపోయాము.

ఈ అనాచారం సృష్టి వ్యవస్థకు ఎప్పుడూ ప్రతికూలమే. క్రియకు ప్రతిక్రియ జరగకపోతే ప్రపంచమంతా చీకటే వ్యాపిస్తుంది. న్యాయ అస్తిత్వమే ఉండదు. పాపానికి ఎవరూ భయపడరు. అవినీతితో దోపిడీలూ, మారణకాండ చేయడానికి ప్రతి ఒక్కరూ ఉత్సాహం చూపుతారు. అయితే అలా జరుగదు. ఈ సృష్టిని తయారుచేసిన వాడు క్రియకు ప్రతిక్రియా నియమాన్ని కూడా సృష్టించాడు. ఫలితంగా దుర్మార్గంలో నడిచే వారు, ఔచిత్యం యొక్క మందలింపు, గద్దింపు కూడా భరించవలసి వచ్చింది. గత శతాబ్దంలో రెండు ప్రపంచ యుద్ధాలు, సుమారు 200 ప్రాంతీయ యుద్ధాలు జరిగాయి. వాటిలో అపార జన–ప్రాణ నష్టాన్ని కలిగించిన, వినాశకర అస్త్రశస్త్రాలు ప్రయోగించబడ్డాయి. గాలిలో, నీటిలో కలిసిన విషాలు అతికష్టంగా మానవ జీవితాన్ని గడిపే స్థితిని కలిగించాయి. దోషాలు, నేరాలు ఉప్పెనలా ఎగిసిపడ్డాయి. శారీరక, మానసిక ఆరోగ్యం చిక్కుల్లో పడింది. ప్రతి ఒక్కరూ అపనమ్మకం, భయం నీడలో మగ్గుతున్నారు. ఈ పరిస్థితులలో ఎవరూ ప్రశాంతంగా ఉండలేకపోతున్నారు. భవిష్యత్తులో పరిస్థితులు ఇంకా దిగజారుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

మనషికి ఎన్నో అప్పజెప్పబడ్డాయి. కాని సృష్టి వ్యవస్థను చిక్కుల్లో పడవేయకూడదు. దానిని సంరక్షించి, పాలించి, అభివృద్ధి పరిచే బాధ్యతలతో ఇక్కడకు పంపబడ్డాడు. కాబట్టి ఈ సుందరమైన ఉద్యానవనం నడిచే విధానాన్ని చెడగొట్టకూడదు.

సరియైన నడవడిక, సరియైన రీతిని, నీతిని ఆచరించినంతవరకు అంతా సవ్యంగానే నడిచింది. ప్రగతి సమతుల్యంగా జరిగింది. అన్నివైపులా పరిస్థితులు సవ్యంగా ఉన్నాయి. అలాంటి సమతుల్య పరిస్థితులకే 'సత్యయుగం' అని పేరు పెట్టారు. మనుషలలో పరస్పర స్నేహం, సహకారం ఉండడంవలన అందరికీ పరస్పర సద్భావనల ప్రయోజనం లభిస్తూ వచ్చింది. ప్రకృతి అనుకూలంగా ఉండేది. ప్రకృతి ప్రతికూలతకు కారణమయ్యే ఆపదలను ఎవరూ సహించేవారు కాదు. సుఖశాంతుల వాతావరణం ఇక్కడి పరంపర. మనిషి తన హద్దులలో ఉన్నంతవరకు అంతా సుఖంగా, సురమ్యంగా ఉండేది.

ఈ సృష్టిలో సదాశయానికి గౌరవం లభిస్తున్న విధంగానే పొగరుబోతుతనంతో నిండిన దుర్మార్గం పడగవిప్పినపుడు వెంటనే కాకపోయినా, కొంత ఆలశ్యంగానైనా దానికి చేదు ప్రతిఫలం ఖచ్చితంగా లభించే వ్యవస్థకూడా ఉన్నది. పిల్లవాడు క్రమశిక్షణను ఉల్లంఘించి పాఠశాలలో అవాంఛనీయ పనులు చేస్తూ ఉంటే ఉపాధ్యాయుడు నిలబడి ఉండమని శాసించి భయాన్ని కలిగిస్తాడు. ప్రస్తుతం అదే జరుగుతున్నది. వ్యక్తులు, సమాజం, దుఃఖం మరియు ఆపదల భయాన్ని భరించవలసి వస్తోంది. వ్యక్తిగత కక్షలు, బల



ప్రదర్శనలలో కలహాల కారణంగా మనిషికి కావలసిన సుఖశాంతులలో భారీ కొరత ఏర్పడుతోంది. బాధలలో వ్యాకులత పడేవారు మత్తు పదార్థాలు, విలాసాలు మొదలైన వాటిని ఆశ్రయించి ఏదో విధంగా బాధలను మరిచే ప్రయత్నం చేస్తూ కనపిస్తున్నారు. అయితే దానితో శాంతి ఎక్కడ లభిస్తుంది? సృష్టి వ్యవస్థలో కొంచెం వెనకాముందు కావచ్చు. కాని ప్రకృతి తన కొరడా ఎప్పుడూ ఝుళిపిస్తూనే ఉంటుంది. లేకపోతే ఇంత పెద్ద విశ్వాన్ని సక్రమంగా నడపడం ఎలా జరుగుతుంది?

ఈ సంసారాన్ని ఎవరు తయారుచేశారో ఆయన తన చేతిలో ఒక అంకుశాన్ని కూడా ఉంచుకున్నాడు. కట్టుబాట్ల ఉల్లంఘన హద్దుమీరినపుడు, లోకులు వివేకాన్ని మరచి దుర్మార్గాలకు బానిసలైనపుడు, వెదికి వెదికి, వారిని వశంలోకి తెచ్చుకోవడానికి కఠినంగా వ్యవహరిస్తూ, మోసం, కపటం పట్ల కటువుగా వ్యవహరిస్తూ ఆ అంకుశాన్ని ప్రయోగిస్తాడు. ప్రస్తుతం అదే జరుగుతోంది. ఈనాటి ఆపదలను చూస్తుంటే సరియైన రీతిని నీతిని వదిలిపెడితే ఎంతటి విపరీతమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందో అర్థమవుతుంది. 600 కోట్ల వ్యక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను అందించడంలో దయను చూపించిన సృష్టికర్త వారు చేసిన వాటికి దండన వ్యవస్థను కూడా ఏర్పాటుచేశాడు. దండనలో దయ అనేది ఉండదని సర్వవిధితమే. కానీ వ్యవస్థ వ్యవస్థ యే కదా! సూక్ష్మంగా పరిశీలిస్తే గత కొంతకాలం నుండి జడలు విప్పిన దుర్మార్గానికి ప్రతిక్రియ ఎంత కఠినంగా, భయంకరంగా ఉందో చక్కగా అర్థమవుతుంది.

మరి ఈ అపరాధాలు చేయడం, ప్రతీకారాన్ని అనుభవించడం అనే క్రియ - ప్రతిక్రియ నిరంతరం జరుగుతుందా? న్యాయాధీశుని నీతి ఎప్పుడూ అలా ఉండదు. దుర్మార్గం అదుపులోకి వచ్చేవరకూ భయపెడుతూ ఉంటాడు. చక్కబరిచే కార్యం ప్రారంభం అయిన తరువాత దండన ఉద్దేశ్యము పూర్తి అవుతుంది. అప్పుడు అందరిపట్ల న్యాయం, కరుణ వర్షింపజేసే వ్యవస్థాపకుడు తన కార్యపద్ధతిని, నీతిని మార్చుకుంటాడు. భయపెట్టడానికి బదులు ప్రేమించే విధానం మొదలుపెడతాడు. సృష్టికర్త ఉద్దేశ్యం మంచి వ్యవస్థను ఏర్పాటుచేయడం. వ్యవస్థ తయారైన వెంటనే తన విధానాన్ని మార్చుకోవడానికి ఎంతో సమయం పట్టదు.

రాబోయే రోజులలో అలాంటి పరివర్తన జరుగబోతోంది. దుర్మార్గాన్ని నిర్జించే అవసరమే లేనపుడు దండన వ్యవస్థ ఎందుకుంటుంది? సంస్కరణలు, నచ్చజెప్పడం, నిదానింపచేయడం లాంటి వాటితో పని జరిగితే దండన అనే కటువైన వ్యవహారాన్ని ప్రయోగించాల్సిన అవసరం ఏముంటుంది? ఎవరైనా మూర్ఖత్వంతో, అనుచిత హఠవాదంతో దుర్మార్గం చేస్తున్నప్పుడు వారిని దండనతో భయపెట్టవలసి ఉంటుంది. అయితే మార్పుకు అనుగుణంగా వారు సరియైన దారిలోకి వచ్చిన తరువాత సంరక్షకులు కూడా తమ రీతిని-నీతిని వెంటనే మార్చుకోవడం చూస్తుంటాము. ప్రేమతో ఇది జరిగితే దండన ప్రక్రియ అవసరమే ఉండదు.



# 3. యుగసంధి యొక్క రాబోయే రోజులు

దూరదృష్టి గల తెలివైన ఉపాధ్యాయుడు తన విద్యార్థులందరి హితాన్ని, ఉజ్జ్వల భవిష్యత్తుని సమానంగా కోరుకుంటాడు. అయినప్పటికి పరిస్థితులకు అనుగుణంగా ఒక్కొక్కరితో ఒక్కొక్క విధమైన వ్యవహారాన్ని నడపవలసి వస్తుంది. పొగరుబోతుతనం పట్ల కోపం, ప్రతీకార వ్యవహారం ఉంటుంది. అయితే క్రమశిక్షణ మరియు బాధ్యతాయుతంగా పనిచేసే వారికి కానుకలిచ్చే వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తారు. ఈ రెండురకాల వ్యవహారాలలోనూ ఉపాధ్యాయునికి ఎటువంటి స్వార్థమూ ఉండదు. హితం కోసం ఒక్కొక్క విధానాన్ని అమలుపరుస్తారు.

నియంత కూడా అలాంటివే రెండు మార్గాలను తన చేతిలో ఉంచుకున్నాడు. వాటి సహాయంతో పరిస్థితులకు అనుగుణంగా వ్యవహారాలను నడుపుతూ ఉంటాడు. పాపులు నరకభయాన్ని అనుభవిస్తారు. పుణ్యాత్ములకు స్వర్గసుఖ రసాస్వాదన చేసే అవకాశం లభిస్తుంది. దండన ప్రక్రియకు ఒకపేరు మహాకాలుడు. ఆయనే దుష్ప్రవృత్తుల పట్ల ప్రతీకారాన్ని చేస్తాడు. రెండవ పక్షం - సుఖ సంభావనలు. క్రమశిక్షణతో ఉండేవారు, కట్టుబాట్లను పాటించేవారు, మానవోచిత సత్కర్మలను ఆచరించేవారు సుఖాలకు పాత్రులవుతారు. అలంకారిక కథలు, గాథలలో దానికి అనేకపేర్లు ఇవ్వబడ్డాయి. పారస్మణి, కల్పవృక్షం పేర్లయితే సుప్రసిద్ధం. మూడవది ఇంకొకటి

ఉన్నది- విశ్వకర్మ. ఈ అన్నిపేర్ల మూలంలో ఉద్దేశ్యం ఏమిటంటే కొన్ని కారణాల వలన కొంత ఆలశ్యం అయినా కర్మకు ఫలం తప్పక లభించడమే.

గత రెండువేల సంవత్సరాలలో ముఖ్యంగా శక్తివంతమైన వర్గం తమ శక్తులను దుర్వినియోగం చేసింది. అవినీతి, పొగరుబోతుతనం, దుర్మార్గాలలో ఆ శక్తులను వినియోగించారు. దాని ఫలితం మన ముందున్నది. మనలో అధిక సంఖ్యాకులు శారీరక, మానసిక కష్టాలను అనుభవిస్తున్నారు. దుర్వినియోగం కారణంగా దారిద్ర్యాన్ని అనుభవించవలసి వస్తుంది. చెడు వ్యవహారాల వలన ద్వేషం, కలహం పెరుగుతూ ఉంటాయి. ఈశ్వరీయ కట్టుబాట్లు ఉల్లంఘన కారణంగా దైవీ ఆపదలను ఎదుర్కొనవలసి వస్తుంది. ఇవి పాపాత్ములు మాత్రమే అనుభవించదగ్గవి. నిందలు, చివాట్లు, అవిశ్వాసమును పొందేవారుగా మరియు దుర్ఘటనలకు ఇలాంటి వ్యక్తులే పాలవుతారు.

దుర్మార్గం బాగా ఎక్కువైనపుడు అది కలియుగం అని పిలువబడుతుంది. దుష్కర్మలు చేసేవారు దండన అనుభవిస్తారు. అయితే మూగవారిగా అవినీతిని చూస్తూ ఉండేవారు, దానితో పోరాడకుండా కర్తవ్యహీనులై, సామాజిక బాధ్యతారహితులై, పిరికితనం కారణంగా, ప్రత్యక్షంగా దుష్కర్మలు చేయకపోయినా వీరుకూడా ఆ వర్గంలోకే చేరుతారు. ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయి. అప్పుడప్పుడు దీనికి కొంత సమయం పట్టవచ్చు. ఈనాటి పాలు రేపు పెరుగుగా తయారవుతుంది. ఈ రోజు నాటిన విత్తనం కొద్దిరోజులు



తరువాత అంకురిస్తుంది. అది వృక్షంగా మారడానికి ఇంకా ఎక్కువ సమయం పడుతుంది.

గత రెండు సహస్రాబ్దులలో శక్తిగలవారు, ధర్మోపదేశకులు, చతుర్వర్ణాలు, ధనాధిపతులు, కళాకారులు తమ సమయాన్ని ధూర్తకార్యాలలోనే వినియోగించడానికి ఏ మాత్రం వెనుకాడలేదు. ఈ తప్పుల కారణంగా దుర్మార్గం పెరుగుతూ వస్తోంది. దానిని ప్రతిక్రియగా వ్యక్తులు మరియు సమాజము హానికారక ఒడిదుడుకులకు లోనవుతూ వస్తున్నాయి. దీని ప్రతిఫలమే సర్వత్రా దుఃఖం, అసమంజసం దుర్మార్గ రూపంలో ముందుకు వస్తూనే ఉన్నది. రాబోయే రోజులలో ఈ స్థితి ఇంకా భయంకరంగా ఉండబోతోంది. ఈ కారణంగానే అంతటా దుఃఖం, కలహాలు, దుర్మార్గం అసాధారణ స్థితిలో పెరుగుతున్నది. అసంఖ్యాకమైన దుర్ఘటనలు ఒకదాని తరువాత మరొకటి ఎదురవుతూ వస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో మానవీయ సత్తా మరియు గొప్పతనం లేదా రెండూ కూడా ఆపదలో పడిన దుర్దినం చూడవలసి వస్తుంది.

సృష్టికర్త సమతుల్యతను దృష్టిలో ఉంచుకుంటాడు. సహనశక్తి హద్దులు మీరనంతవరకే అతడు చెడుని సహిస్తూ ఉంటాడు. విషయం చేజారినపుడు ఆయన కూడా పెద్ద అడుగే ముందుకు వేయవలసి వస్తుంది. వైద్యశాలలో దుర్ఘటనలో బాగా దెబ్బతిన్న రోగికి అందరికంటె ముందు ప్రాధాన్యత ఇస్తారు. 'ఇంటెన్సివ్‌కేర్'లో ఉంచుతారు. అదే విధంగా భయంకర దుర్ఘటన జరిగిన చోట ముందు పనిచేయాలి.

అన్యాయాన్ని చేసేవారు, దానిని సహించేవారు ఇద్దరూ పాపాత్ములే. అవినీతిగా ప్రాణాల్ని హరించేవారు, అన్యాయం ముందు తలవంచేవారు పాపంలో సమాన భాగస్తులే. వీరితో పాటు అంతా అర్థం చేసుకుంటూ కూడా దూరంనుండి చూస్తూ, నిరోధించే ప్రయత్నం చేయనివారుకూడా ఈ పాపంలో భాగస్తులే.

భగవంతునికి ముగ్గురుమీద కోపమే. పాడవుతున్న దానిని చూస్తూ ఉండడం మూగజీవులు, బాధ్యతారహితుల పని. భగవంతుడు అలాంటి వాడు కాదు. లోకులు ఎంతగా చెడగొట్టినా చివరికి భగవంతుడు అందరినీ సరిచేస్తాడు. వృద్ధాప్యంతో శరీరం మరణిస్తుంది. కుటుంబీకులు దానిని కాల్చివేస్తారు. కాని భగవంతుడు దానికి మరో జన్మనిస్తాడు. మరల నవ్వుతూ, ఆడుతూ ఉండే స్థితికి తీసుకొస్తాడు. గడచిన రోజులలో చెడు బాగా ఉన్నది. ప్రతీకార స్థితి దాటింది. మిగిలినదంతా 1990-2000ల మధ్య పది సంవత్సరాలలో జరుగుతుంది. ఈ పది సంవత్సరాలలో మహాకాలుని రెండవ భూమిక సంపన్నమవుతుంది. ప్రసవవేదనలా ఉంటుంది. ప్రసవకాలంలో గర్భిణీ స్త్రీ ఒక ప్రక్క సహించరాని కష్టాన్ని భరించవలసి ఉంటుంది. మరోప్రక్క సంతానప్రాప్తి అనే సుందర సత్యం మనసును పులకరింపజేస్తుంది.

యుగసంధి యొక్క ఈ పది సంవత్సరాలు ఇలాంటి సంఘటనలతోనే నిండి ఉంటుంది. గత రెండు వేల సంవత్సరాల నుండి నడుస్తున్న అవినీతికి మందలింపుగా అనేక కష్టాలు కూడా ఈ



రోజులలోనే వ్యక్తుల జీవితంలో, సమాజ వ్యవస్థలో, అవాంఛనీయ ప్రాకృతిక పరిస్థితులలో దృష్టిగోచరమవుతూ ఉంటుంది. గతకాలంలో చెలరేగిన దుర్మార్గానికి దండన లభిస్తున్నదని ప్రజలకు అనుభవపూర్వకంగా తెలుస్తుంది. భవిష్యత్తులో ఇక అలాంటి తప్పులు చెయ్యకూడదని అనుకుంటారు. మనుష్యులు ఒకరినొకరు మోసం చేసుకోవచ్చు. కానీ సృష్టికర్త నియమ-విధానాలను మోసం చేయలేరు. సృష్టికర్త కళ్ళలో దుమ్ముకొట్టడం ఎవరికీ సాధ్యంకాదు. ఎలా చేస్తే అలానే భరించాలి. ఈ నియమం జరుగుతూనే ఉంది - జరుగుతూనే ఉంటుంది కూడా. ప్రస్తుత కష్టాలను ఈ దృష్టితోనే చూడాలి.

తల్లి పిల్లవాడిని సంస్కరించడానికి ఒక కంటితో కోపాన్ని చూపిస్తూనే రెండవ కంటితో మురిపెం కూడా దాచుకుంటుందనే విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. ఆమె మందలింపులలో సంస్కరించబడిన బాలకుడు భవిష్యత్తులో తప్పులు చేయకుండా సరియైన మార్గాన్ని ఎంచుకొని సుఖంగా జీవించాలనే హితం కూడా దాగి ఉంటుంది. వర్తమాన యుగసంధికాలం ఈ రెండు ప్రక్రియల సమిశ్రణంగా ఉంటుంది.

భవిష్యత్తులో సుందరమైన పరిస్థితులు అవతరిస్తాయి. ఈ ప్రస్తుత యుగసంధి సంవత్సరాలలో మానవుడు శాంతి, సౌజన్య మార్గం మీద నడవడం నేర్చుకొని, కర్మఫల సునిశ్చిత ప్రక్రియను అవగతం చేసకొని, ఏది చేయాలో అదే చేయాలి. బుద్ధిమంతులు నడిచే దారిలోనే నడవాలి.

# 4. బుద్ధిసంగత ప్రతిపాదనల స్వీకరణ

సాధారణంగా గాయాన్ని పూడ్చడానికి సమయం పడుతుంది. కాని డాక్టర్ రక్తస్రావాన్ని తొందరగా ఆపడానికి కుట్లు వేస్తాడు. గత రెండువేల సంవత్సరాల నికృష్ట పరిస్థితులను సరిచేయడానికి కూడా ఇదేవిధంగా తక్కువ సమయం పట్టాలి.

తక్కువ సమయంలో గాయాన్ని కుట్టి సరిచేయడం కూడా నియంత యొక్క విశేష వ్యవస్థలో ఒక చమత్కారమే. 21వ శతాబ్దం అలాంటి చమత్కారాలతోనే నిండి ఉంటుంది. చేసిన తప్పులకు చాలా కాలం అనుభవించవలసిన దండనల బదులు చిన్న హెచ్చరికల ద్వారా సరిచేసే చమత్కారాలు జరుగనున్నాయి. వేల సంవత్సరాల నుండి వర్షిస్తున్న అవినీతిని తక్కువ సమయంలో మార్పుచేసే అవకాశం లభిస్తోంది. పొగరుబోతులకు తగిన దండన బదులు కేవలం భయపెట్టి, హెచ్చరించి సరియైన మార్గంలో నడిపించే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మనిషి వ్యతిరేకంగా ఆలోచిస్తూ, వ్యతిరేకంగా పనిచేస్తూ ఉంటే, దాని ప్రతిఫలం కూడా భయానకంగానే ఉంటుంది. అయితే యదార్థాన్ని గ్రహించి ఆచరించినపుడు పెద్ద పెద్ద తప్పులు కూడా కొద్దిపాటి సమయంలోనే అవగతమై దానికి సమాధానం కూడా వెంటనే లభిస్తుంది. 20వ శతాబ్దం అంతం అలాంటిదే. తెలివిగలవారు ముందుకు వేగంగా వస్తున్నారు. సంస్కరణల ప్రక్రియ కూడా వేగంగా జరుగుతోంది.



అతి దీర్ఘకాలంగా జరుగుతూ, రాబోయే రోజులలో వరుసగా భయానక పరిస్థితులను ఆవిష్కరిస్తున్న ఈ తప్పులు అంత త్వరగా సంస్కరించబడతాయనడం అత్యాశే. కానీ తెలివితేటలు ఉపయోగించి తప్పులను సరిదిద్దుకోవడమే సంయోగ్యత.

నాటిన విత్తనం కొంత సమయానికి అంకురించి అవసరమైన ఎరువులు, నీరు లేకపోయినా మొలకెత్తి చెట్టుగా తయారవుతుంది. సద్బుద్ధి ఉద్భవం, పెరుగుదల కూడా ఇలాంటిదే. తెలివితేటలు అలవడినంతనే కఠినంగా కనిపించే పరిస్థితులు తక్కువ సమయంలోనే పరిష్కరింపబడతాయి. దుర్బుద్ధే దుష్పరిణామాలను ఉత్పన్నం చేస్తుంది. అది తారుమారై సద్బుద్ధిగా మారినప్పుడు పరిస్థితులు సంస్కరింపబడుటలో కూడా ఆలశ్యం జరుగదు.

సామాన్య గణిత గణాంకాల ప్రకారం ఎన్నో శతాబ్దాలలో జరుగవలసిన మార్పు ఒక శతాబ్దిలోనే జరుగుతుంది. అర్థం కానంతవరకు ఏ సమస్య అయినా చాలా సమయం తీసుకుంటుంది. కాని తప్పు ఎక్కడ వుందో తెలిసినప్పుడు దాన్ని సరిదిద్దుకోవడానికి ఎంతో సమయం పట్టదు. ఈ దృష్ట్యానే ఇరవై ఒకటవ శతాబ్దం సంస్కరణ శతాబ్దంగా పిలవవచ్చు.

అసంబద్ధమైన తెలివి వేలాది సమస్యలకు కారణం. మంచితనంతోనే శాంతంగా జీవించగలమనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. దుర్బుద్ధిని త్యజించి, దుర్మార్గం నుండి బయటపడి

సజ్జనులకు శోభనిచ్చే రీతిని, నీతిని సొంతం చేసుకోవాలని ప్రతీవ్యక్తీ ఆలోచించడం మొదలుపెట్టాడు. ప్రస్తుతం ఇలాంటి గాలి వీస్తోంది. నీతితో సంపాదించినది కొద్దిదే అయినా సుఖానికి కావలసిన సాధానాలను అందిస్తుంది. అవినీతితో సంపాదించినది ఎంత ఎక్కువైనా అది ఆపదల మీద ఆపదలను సృష్టిస్తుంది. ఈ రోజులలో ఎక్కడ విన్నా మంచితనము యొక్క రీతి-నీతి గురించే చర్చ జరుగుతోంది.

ఉదాహరణకు శాంతికుంజ్ నుండి ఆవిర్భవించిన ఒక చిన్న ప్రవాహాన్ని చూడవచ్చు. ఇక్కడ నవయుగానికి అనుగుణంగా శిక్షణ వ్యవస్థ ఏర్పాటుచేయబడింది. సాధారణంగా అత్యధిక ప్రత్యేక ప్రణాళికలతో ధనరాశి ఉపయోగించినా ఇది సాధ్యం కాదు. చిన్న నిర్మాణానికి కూడా ఎక్కువ శక్తి, సాధనాలు అవసరమవుతాయి కానీ శాంతికుంజ్ లాంటి చిన్న ఆశ్రమంలో రెండువేల వ్యక్తులకు నియమిత నవయుగ శిక్షణ ఇవ్వబడుతోంది. విద్యాలయాలలో విద్యార్థులు తమ భోజన వ్యయాన్ని స్వయంగా వారే భరించాలి. కానీ శాంతికుంజ్‌లో రెండువేల మంది శిక్షణార్థులు నియమిత భోజన సదుపాయాన్ని ఉచితంగా పొందుతున్నారు. ధనికుల-పేదవారి మధ్య ఎటువంటి బేధభావాలు ఉండరాదనే ఈ ఏర్పాటు చేయబడింది. ఏ నిరుపేదా "మా వద్ద భోజన ఖర్చులు ఉంటే అత్యంత విలువైన ఈ శిక్షణను మేము కూడా పొందేవారం కదా!" అని అనుకోకూడదు.



శిక్షణ సాధారణంగా వాణి ద్వారా జరుగుతుంది. విషయం అంతా తెలుస్తుంది. చెవులద్వారా మస్తిష్కం దాకా చేరుతుంది. అనేకసార్లు ఈ చెవిలో ప్రవేశించి ఆ చెవి గుండా బయటకు వెళ్ళిపోతుంది. కానీ, శాంతికుంజ్‌లో అయిదు రోజుల స్వల్ప సమయంలో చెప్పినది, విన్నది అసాధారణ ప్రాణశక్తితో నిండి ఉంటుంది. ఇందువలననే అది చిరకాలం అంతరాళాల్లో తన స్థానాన్ని పదిలం చేసుకొని, వ్యావహారిక జీవనంలో క్రియాకలాపంగా తయారై తన స్థాయిని పరిచయం చేస్తూ ఉండేంత ప్రాణవంతంగా ఉంటుంది.

ధార్మిక, ఆధ్యాత్మిక వక్తలకు, శ్రోతలకు ఈనాడు కొదవలేదు. ఎక్కడ ఆకర్షణ అధికంగా ఉంటే అక్కడ పెద్ద సంఖ్యలో జనం గుమ్మిగూడతారు. అయితే వాక్కులోని రసాన్ని ఆస్వాదించడం తప్ప వెంట తీసుకెళ్ళి, జీవనధారలో వ్యావహారికంగా తయారుచేసుకొని స్థిరంగా ఉంచుకొనే ప్రయత్నం చేయరు. అవినీతి, స్వార్థం లోకులను బాగా ఆకర్షిస్తాయి కూడా. మనసు లోతులకు కూడా చొచ్చుకువెళ్తాయి. ఆలోచనాత్మక వరదానాలను ఉన్నతంగా ఉంచుకుంటూ కూడా తమ స్థానాన్ని, పునాదులను కాపాడుకోవడాన్ని బహుశా అక్కడక్కడా చూస్తుంటాము. శాంతికుంజ్ మార్గదర్శనమే అలాంటిది. కేవలం అయిదురోజుల సత్సంగం అయిదు సంవత్సరాల సాధనా ప్రభావాన్ని చూపుతుంది. దీనితోపాటు శిక్షణ ఎంత లోతుగా, ఎంత ఉన్నతంగా ఉండాలనేది కూడ తెలియజేస్తుంది.

అనేకసార్లు చెప్పబడినవి, కంఠస్థము అయినవి వినడానికి, అర్థం చేసుకోవడానికి ఎంతోసేపు పట్టదు. వీటన్నిటిలో ఏ విరోధము యొక్క ఝంఝూటం కూడా ఉండదు. మెదడు మీద ఒత్తిడి కూడా పడదు. కానీ కాలానుగుణమైన యుగధర్మంలో నూతనత్వమూ, వివాదాస్పద విషయాలూ రెండూ కలసి ఉంటాయి. వాటిని స్వీకరించి, హృదయాంగమం చేసుకోవడానికి బుద్ధి మీద ఒత్తిడి బాగా పడుతుంది. కనుకనే లోకులు సహజంగా ప్రచలనలో ఉన్న విషయాలనే అర్థం చేసుకొని స్వీకరిస్తూ ఉంటారు. అయితే తర్కము, సత్యము, ప్రమాణాలు, ఉదాహరణలు అధికంగా ఉన్నా వాటిపట్ల అసమ్మతినే వ్యక్తపరుస్తూ ఉంటారు. కాల పిలుపుని, యుగధర్మాన్ని ఎటువంటి వివాదాలు, ఝంఝూటాలు లేకుండా స్వీకరించిన సంఘటనలు చాలా తక్కువ. అయితే శాంతికుంజ్ ప్రతిపాదనలు, పరామర్శల పట్ల ఆశ్చర్యం వ్యక్తపరచినా ఎవరూ వాటి యదార్థతను ప్రశ్నించలేదు.

సాధారణంగా స్వార్థసిద్ధికి చెందిన పరామర్శలే భౌతిక, ఆధ్యాత్మిక క్షేత్రాలలో అనుకూలమైనవిగా భావిస్తారు. అవి సహజంగానే ఆకర్షిస్తాయి. లోక కళ్యాణం, నవ నిర్మాణాలకు చెందిన వాడుకలో లేని ప్రతిపాదనలను తూలనాడడం, అపహాస్యం చేయడమే జరుగుతూ ఉంటుంది. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే **ప్రచలనాన్ని*** విరోధించే యుగధర్మ సూత్రాలను, నూతన ఆలోచనలను ఇప్పుడు సామాన్య బుద్ధి ద్వారానే అర్థం చేసుకొని స్వీకరించగలుగుతున్నారు.

* ప్రచలన : **అందరూ ఆచరించే విధానం**



## 5. ప్రగతి దిశగా ముందడుగు

ఈ రోజులలో అవినీతితో అనైతికంగాను, అవాంఛనీయ పద్ధతులను అనుసరించైనా సరే అధిక ధనాన్ని, వైభవాన్ని సంపాదించినవారే బుద్ధిమంతులుగా పరిగణింపబడుతున్నారు. కొంతమంది సిద్ధాంతాలను కూడా చెబుతుంటారు. సభ్యసమాజం వాటిని సమర్థిస్తుంది కూడా. కానీ వ్యావహారికంగా పై వారికే గుర్తింపు లభిస్తోంది. న్యాయాన్ని, అర్హతను సమర్థించేవారు, నిజజీవితంలో వాటిని ఆచరించేవారు అరుదుగా తగులుతూ ఉంటారు. నీతి, నిజాయితీ అనేవి మాటలవరకే పరిమితమయ్యాయి. వ్యవహారానికి పనికిరానివిగా భావిస్తున్నారు. వాటివలన ఏవైనా కష్టనష్టాలు అనుభవించవలసివస్తే సమాజం ముందు మూర్ఖుడుగా నిలబడవలసి వస్తుంది.

ప్రజల నమ్మకాలు, తర్కాల ఆధారంగా వారు నిరుత్తరులను చేసే ప్రయత్నం ఎంతోమంది ఎన్నోసార్లు చేశారు. కాని విజయం సాధించిన వారు చాలా అరుదు. నలువైపులా వ్యాపించియున్న ఉదాహరణలు ఎంత ఆధిక్యతను ప్రదర్శిస్తాయంటే పాతుకుపోయిన నమ్మకాలను ఒక్కసారిగా మార్చడం చాలా కష్టంగా తోస్తుంది కాని అసంభవం అయితే కాదు. ప్రత్యక్ష ఉదాహరణలలో ఒకే విషయం గోచరమవుతుంది. వాడుకలో ఉన్న నమ్మకాలను అనుసరించేవారు లాభంలో ఉంటారు. అటువంటప్పుడు సిద్ధాంతాలను వ్యావహారికంగా

కూడా స్వీకరించాలి అన్న విషయం కూడా వారికి తోచదు.

శాంతికుంజ్ ప్రతిపాదించిన ఉదాహరణల ద్వారా ఈ నమ్మకం బహుజనుల విశ్వాసపాత్రమే అయినా కూడా అది సరికాదని ఋజువవుతున్నది. నిజమేమిటో అర్థమైన తరువాత చివరికి దానిని అంగీకరిస్తున్నారు కూడా. దీనికి కారణం వ్యవహారంలో కనబడే దానిని కూడా ఆచరింపదగనిదిగా అసంఖ్యాకులు అంగీకరిస్తుంటారు. నీతి–నిష్ఠ, సమాజనిష్ఠ లాంటి ఉన్నత ఆదర్శాలను వ్యవహారికంగా గుర్తించే వారి ఒక పెద్ద సముదాయము తయారవుతోంది. తమ నిజజీవితంలో, పరిసర ప్రాంతాలలో ప్రయోగపూర్వకంగా ఉత్కృష్టమైన నీతియే లాభదాయకమని, దానిని సొంతం చేసుకోవడం ద్వారానే తన మరియు తనవారి హితాన్ని సాధించగలుగుతామని తెలుసుకుంటున్నారు.

లక్షలాది మంది తమ ఆలోచనలను తరచుగా మార్చుకుంటూ ఉంటారు. తర్కము, ప్రతిపాదనలు మరియు వివాదాలు కొంతమందిని తమ వెనుకటి నమ్మకాలను మార్చుకోవడానికి ప్రేరేపిస్తాయి. నిజాన్ని తప్పుగాను, తప్పును నిజంగాను నిరూపించడమే వకీలు వృత్తి. అయితే తమ తప్పులను తెలుసుకొని తదనుగుణంగా తమ ఆచారాలను మార్చుకునేవారు చాలా తక్కువగానే కనిపిస్తారు. ఈ సందర్భంగా శాంతికుంజ్ ద్వారా జరిగిన ప్రతిపాదనలు అనన్యకీర్తిని పొంది విజయాన్ని సాధించాయి. ఈ రోజులలో అసత్య విజయం, సత్య ఓటమిని అంగీకరిస్తుంటారు. అయినప్పటికీ సమయ ప్రతికూలతను



తలదన్ని లోక ఆచారాలలో అసాధారణ పరివర్తన తీసుకువచ్చే సిద్ధాంతశైలిని, తర్క ప్రక్రియను శాంతికుంజ్ ప్రతిపాదించింది.

వాస్తవానికి విప్లవాలు ఇలాగే ఉంటాయి. వాటికి వాద వివాదాలు ఆధారం కాదు. విషయాన్ని అంతరాళాల లోతుకు, ఆచారాల స్థాయికి తీసుకువెళితేనే లోకులు దానిని స్వీకరించి జీవనక్రమంలో ఆవిష్కరించుకుంటారు. ఈ కార్యం ఆదర్శవాద కార్యాలలో ఇంకా కఠినంగా ఉంటుంది. ప్రజలు పూర్వపు ఆచారాలతో ఏ విధంగా అతుక్కుపోయి ఉంటారంటే, వ్యావహారాలన్నీ వారి స్వార్థస్థితికి అనుకూలంగా తయారై ఉంటాయి. ప్రస్తుతం ఇవే చలామణి అవుతూ తమసామర్థ్యాన్ని నిరూపించుకుంటున్నాయి. కానీ శాంతికుంజ్ ఆలోచనాధారలు– దురహంకారులకు, కేవలం లాభాన్ని మాత్రమే ఆలోచించేవారికీ కూడా, చివరికి సత్యమే విజయం సాధిస్తుందని గుర్తించేలా చేస్తున్నాయి. అబద్ధానికి కాళ్ళుండవు. ఏదో విధంగా అది జయించేట్టు చేసినా చిరస్థాయి గుర్తింపు దానికి లభించదు. నిజమైన హృదయంతో దానిని అంగీకరించలేరు.

ఈ దిశగా ప్రయత్నాలైతే జరుగుతూ వచ్చాయి. విజయం అపజయం కూడా లభిస్తూ వచ్చింది. కానీ ప్రత్యక్ష ప్రతిపాదనలకే ప్రాధాన్యత లభించే ఈ బుద్ధివాదయుగంలో శాంతికుంజ్ ఆలోచనాధారలలో ప్రతి ఆలోచనాపరుడు మానవీయ గౌరవ ఆదర్శాలను ఆచరించడం మినహా మరే మార్గం కనిపించడలేదనే నిర్ణయానికి రాక తప్పడంలేదు.

యుగ నిర్మాణానికి ఇది ఒక సాటిలేని పద్ధతి. ఇప్పటివరకు ఆధ్యాత్మిక మరియు భావనాత్మక స్థాయిలోనే ప్రభావితం చేయడం జరుగుతూ వచ్చింది. అయితే తర్కం, తథ్య మరియు ప్రమాణాలలో నవయుగ ఆధారమును, బుద్ధి ఆధారంగా ప్రతిపాదించడం సాధ్యంకాదు. ఈ కఠిన కార్యాన్ని శాంతికుంజ్ తన కార్యస్థలం నుండి ప్రారంభించింది. దీని ఫలితంగా అసంఖ్యాకులైన ప్రజలు తమ జీవనాన్ని పరివర్తన చేసుకున్నట్టు కనిపించింది. చెడుమార్గంలో వెళ్ళే దుర్మార్గుల పిలుపు వదిలిపెట్టి సరియైన, శ్రేయస్కరమైన మార్గంలో నడవడానికి తమంతతాము ముందుకు వస్తున్నారు. బౌద్ధిక ప్రతిపాదనలే కాదు, ప్రాణప్రక్రియల సమన్వయం కూడా ఈ ప్రక్రియలతో జోడించబడింది.

అయిదురోజుల విశిష్ట శిక్షణలో జన జీవనం మీద ముద్ర వేసే విధంగా వ్యక్తిని తయారుచేసే వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. ఇది ఒక సాటిలేని ప్రయోగం. ధర్మ ఉపదేశాలు ఉప్పెనలుగా ఉన్న ఈ కాలంలో పరివర్తన ప్రభావం స్వల్పంగా ఉన్నచోట శాంతికుంజ్ విశిష్ట ప్రక్రియ సాటిలేని ప్రభావాన్ని చూపుతోంది.

ప్రస్తుత ప్రవాహానికి వ్యతిరేకంగా 21వ శతాబ్దం మహిళా ప్రాధాన్యతా సమయంగా ప్రతిపాదించి దానిని అంగీకరింపచేయడానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొనవలసిన అవసరం రాలేదు. విద్య ఎక్కువగా ఉన్నచోట ఈ నిజాన్ని బుద్ధి ఆధారంగా



కూడా అంగీకరించారు. కానీ ఒక సాటిలేని చమత్కారం ఏమిటంటే నిరక్షరాస్యులయిన మహిళా సముదాయం కూడా ఈ నవయుగ సందేశాన్ని అంగీకరించారు. ఎన్నో ఒత్తిడులు, అవరోధాలను ఎదుర్కొంటూ కూడా ప్రగతి పథంలో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు.

ఒకప్పుడు ఈడు వచ్చిన మహిళలకు వయోజనవిద్య అనే మాట విని సిగ్గు కూడా వచ్చేది. వారు అందుకు సిద్ధపడేవారుకాదు. అయితే ఇప్పుడు శాంతికుంజ్ పరికరములో దాదాపు సగం ప్రౌఢ మహిళలు పట్టుదలతో, ఆనందముతో ఇదంతా ఆలోచించడం మొదలుపెట్టారు. శిక్షణ ఏర్పాటు అయిన తరువాత అధ్యాపకుల సహాయ ఫలితంగా ఇప్పుడు వారు బోధనాకార్యాన్ని కూడా నిర్వహించడం ప్రారంభించారు. ఒకప్పటి ముసుగు మరియు పరదాల ఆనవాయితీ ఇప్పుడు పూర్తిగా తొలగిపోయి ఆ రివాజు పూర్వం ఎప్పుడైనా ఉండేదా అనిపిస్తోంది. నారీ ప్రగతి ఒక గాలి దుమారంలా ప్రబలింది. దుస్సాహసంతో, ఒత్తిడితో కూడా ఫలితం కానరానిచోట ఇప్పుడు సర్వత్రా ఈ దిశలో నిష్ఠతో ముందుకుసాగే ఉత్సాహం పెల్లుబుకుతోంది. ఇదంతా చూస్తూఉంటే ఈ ప్రయత్నాల వెనుక ఏదో ఒక అదృశ్యశక్తి పనిచేస్తూ స్త్రీ పురుషులిద్దరూ ఒకే స్థాయికి చేరే లక్ష్యం వైపు తీసుకెళుతున్నట్టు తోస్తోంది.

---

**పరికరము : క్షేత్రము, వాతావరణము, పనిముట్టు మొదలగునవి ;**

# 6. ప్రస్తుత సమస్యలు పరిష్కరింపబడి తీరతాయి

ఒకప్పుడు ఇంటింటా అంధవిశ్వాసాల ఆధిక్యత ఉండేది. భూతప్రేతాలు, మంత్ర తంత్రాలు, తాయెత్తులు, వశీకరణల గురించి ఇంటింటా చర్చా విషయాలుగా ఉండేవి. ఎవరిమీద మంత్ర విద్య, చేతబడి, బాణామతి లాంటివి ప్రయోగించ బడుతున్నాయి అనే చర్చ ఇంటింటా ప్రతినోటా వినబడేది. సందేహాలు, అపనమ్మకాల భయం, పరస్పర కలహాలు, విద్వేషాలు కలహానికి కారణంగా ఉండేవి.

కొంతమంది ధూర్తులు ఈ విడంబనను ❋ తమ వ్యాపారంగా మార్చుకున్నారు. చిన్న చిన్న రోగాలను, భూత, ప్రేత, పిశాచాల పనిగా భావించేవారు. ఎవరికి ఎవరిమీద కోపం వచ్చినా ఈ ప్రయోగాలనే ఆశ్రయించేవారు. అమాయకులు వీటిని నమ్ముతూ ఉండేవారు కూడా. ప్రతి రోజు పరస్పర కలహాలు, సందేహాలు, అంధవిశ్వాసాలు, విరోధాలు ముందుకువచ్చేవి. మంత్రగాళ్ళు ఈ పరిస్థితులను తమ జీవనభృతికి వ్యాపారంగా సాగించేవారు. ఏ కారణమూ లేక శాంతిపూర్వకంగా ఉండవలసిన చోటకూడా చిన్నచిన్న గ్రామాలలో దుర్భావనల వల్ల సందేహాలు, అవిశ్వాసం, దుర్భావనల వాతావరణం తయారయ్యేది. అగ్నిలో ఇంధనం పడినప్పుడు మంట ఇంకా ఎక్కువ అవుతుంది. కుతూహలం గలవారు కూడ తమ

❋ విడంబన : అనుసరించుట, విస్తరించుట, కూడనిది చేయుట. ఉదాహరణకు రక్షకుడు భక్షకుడగుట.



మనోరంజనం కోసం వదంతులను వ్యాపింపజేసి గోరంతలు కొండంతలుగా చేసేవారు. ఈ విధంగా ఎవరో ఒకరి చేతిలో మోసానికి గురవుతూ ఉండేవారు.

ఈ అవిశ్వాసం ఎక్కడ పుట్టిందో, ఇప్పుడు ఎక్కడికి వెళ్ళిందో అనేది ఆశ్చర్యంగానే ఉంది. తెలివి లేకపోవుట వల్ల గోరంత కొండంత అయ్యేది. తెలివి ఉద్భవించిన తరువాత ఈ మంత్రతంత్రాలు, చిక్కుముడులు ఎలా తిరోగమించాయంటే గాడిద తలమీద కొమ్ములు ఎప్పటికీ మొలవనే లేదు అన్న చందంగా ఉంది.

ఇటువంటి భ్రాంతులే మనిషికి అప్పుడప్పుడు తన విషయంలో ఇప్పటికీ వస్తుంటాయి. తరచు శరీరంలో రోగాలు వస్తుంటాయి. వాటి చికిత్స కోసం ప్రతినిత్యం క్రొత్త ఔషధాలు ప్రయోగిస్తుంటారు. ఇంత జరిగినా కూడా వాటిలో ఏది లాభదాయకం, ఏది హానికరం అనే వివాదం అపరిష్కృతంగానే ఉంటుంది. ఒక రోగికి ఉపయోగపడ్డ చికిత్స మరో రోగికి అదే రోగంలో హానికరంగా కనిపిస్తుంది. వైద్యులు, ఔషధాలను ఇందువలననే మార్చుతూ ఉంటారు. ఇలా చాలాకాలంబట్టి జరుగుతోంది. ఇప్పటికీ ఏదో ఒక నిర్ణయానికి రావడం సాధ్యం కాలేదు.

ఈనాటికి శరీరంలోని ప్రతిభాగం మీద మనసుకు అధికారం ఉంటుందనే ఒక నిజమైన నిష్కర్షకు వచ్చారు. మనసును గనుక నియంత్రించి సన్మార్గంలో పెట్టినట్లయితే శరీరంలో అన్ని భాగాలు తమతమ పనిని సరియైన రీతిలో చేయడం ప్రారంభిస్తాయి. రోగాలు కూకటివేళ్ళతో పెకలించబడతాయి. దీనికి వ్యతిరేకంగా చింతన

తారుమారుగా ఉండి, చెడు ఆలోచనలు మస్తిష్కాన్ని ఆవరించి ఉంటే శరీరంలో ఏ స్థానిక వ్యథా లేకపోయినా కూడా అనేక కాల్పనిక అవ్యవస్థలు ఎదురవుతాయి. పూర్తి నమ్మకం కలిగిన ఏవో కొద్ది మందులు మాత్రమే పనిచేస్తాయి. దీనివలన రోగాలకు మూలం మనసులోనే ఉంటుందని శరీరం దాని ప్రతిబింబం మాత్రమేఅని స్పష్టంగా తెలుస్తోంది. సరళమైన, సౌమ్యమైన, సద్భావనలతో నిండిన ఆలోచనలు కనుక చేస్తే రాబోయే రోజులలో ప్రకోపించే రోగాల అస్తిత్వం కూడా కనబడదు. ఈ సత్యాన్ని గనుక ప్రజలు ముందుగానే అవగతం చేసుకోగలిగితే ప్రతిఒక్కరూ తమకు తామే చికిత్స చేసుకోగలుగుతారు. దానికోసం అటుఇటూ దారితప్పి తిరగవలసిన అవసరం ఉండదు.

ఉద్విగ్నత, దుఃఖాలకు కూడా ఇదే విషయం వర్తిస్తుంది. లోకులు దిగులు, భయం, ప్రతికూలతలే ప్రతికూల పరిస్థితులకు కారణమని అనుకుంటారు. అయితే ఇవే పరిస్థితులలో, అవే సాధనాలతోనే అనేకమంది ఆనందంగా, సంతోషంగా జీవనాన్ని గడుపుతున్నారనే విషయాన్ని మరచిపోతుంటారు. ప్రతికూల పరిస్థితులను అనుభవించబడంలో చిత్తప్రవృత్తులే ప్రధాన భూమికను నిర్వర్తిస్తాయి. పరిస్థితులను మార్చడానికి పరుగులు పెట్టేకంటే మనస్సు యొక్క పొసగని రీతిని, నీతిని సంస్కరించగలిగితే ప్రతిస్థితిని మనసుకు అనుకూలంగా తయారు చేసుకోవడంలో ఎటువంటి కష్టాలూ ఉండవు. తమ తప్పులను అందువలననే ఇతరుల మీదకు నెట్టివేస్తూ ఉంటారు.



చెడుచింతన అభ్యాసంలో చొరబడకపోతే సరళంగా, సౌమ్యంగా జీవించే ప్రతివ్యక్తి తన వర్తమాన పరిస్థితులను సంస్కరించుకోగలుగుతాడు. తప్పులు దిద్దుబాటు అవగానే చుట్టుముట్టినట్లు కనబడిన ప్రతికూల పరిస్థితులలో ఒక్కటి కూడా కనిపించదు.

ఇంద్రియాల దురుపయోగం కష్టాలకు కారణమవుతుంది. ఈ విషయాన్ని ప్రజలు గనుక హృదయంగమం చేసుకుంటే కోరికలు – ఆకాంక్షలను తీర్చుకోవడానికి ఎవరూ పరుగులుపెట్టరు. కేవలం సంయమన సాధనతోనే అత్యధిక సమస్యలు పరిష్కరించబడతాయి. నాలుకను అదుపులో ఉంచుకుంటే అనవసరమైన, అభక్ష్య పదార్థాల మీద కోరిక పుట్టదు. పొట్ట సమతుల్యతలో ఉంటుంది. జీర్ణప్రక్రియ సాఫీగా ఉంటుంది. కాముకత మానసిక వికారం. లోకులు దానిని శారీరక కోరిక లేదా అవసరంగా భావిస్తుంటారు. కానీ అది నిజంకాదు. ఈ చిన్న సిద్ధాంతాన్ని అర్థం చేసుకోగలిగితే కామంతో ఉత్పన్నమయ్యే అనేక అనాచారాలలో ఒక్కటి కూడా కనబడదు. స్త్రీ పురుషులిద్దరూ కలిసిమెలసి ఉపయోగకరమైన ఎన్నో గొప్ప కార్యాలలో నిమగ్నమవుతారు. దానివలన ఎనలేని సౌకర్యాలు ఒనగూడతాయి. తద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే అనౌచిత్య పరిస్థితులకు వ్యాకుల పడవలసిన అవసరం ఉండదు. కళ్ళు, చెవులు, ముక్కు, ఇంద్రియాలలో క్రియాశీలమైన వాటిని ఉపయోగించే ముందే ఏది ఔచిత్యం, ఏది అనౌచిత్యం, ఏది ఆచరణీయం, ఏది ఆచరణీయం కాదు అనేది ఆలోచిస్తే, మస్తిష్కం వ్యతిరేక దిశలో ఆలోచించదు. తద్వారా హానికారక

ప్రయత్నాలవైపు అడుగు ముందుకు వేయడం జరుగదు. విశిష్టమైన సుఖశాంతులతో నిండిన జీవితాన్ని విధ్వంసం చేసుకోవలసిన అవసరం ఎవరికీ ఉండదు.

లభించిన వస్తువులను సరియైన రీతిలో ఉపయోగించడం మనిషి యొక్క బుద్ధికి ప్రథమ చిహ్నం. జీవనచర్యలో కలిసి ఉన్న మనసును అన్నిటికంటే మంచి సాధనంగా గుర్తించి, దాని సద్వినియోగం, దుర్వినియోగాన్ని ఆరంభంలోనే ఆలోచించగలిగితే ఎప్పుడూ, ఎల్లప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉండే జీవితం లభిస్తుంది. ముందుముందు మనం ఎదుర్కొనే అనాచారాలు, యుద్ధాలు, కలహాలు ఏవీ కూడా మనముందుకు వచ్చి హైరానా పెట్టవు. ఈ ప్రపంచంలో తెలివిని ఉపయోగిస్తే సమాధానం దొరకని, నివారించలేని కఠిన పరిస్థితులు ఏవీ ఉండవు. **ఈ సంసారం భగవంతుని రమ్యమైన ఉద్యానవనం. ఇందులో అన్ని వైపులా అన్నిరకాల సౌకర్యాలు నిండిఉన్నాయి. ఎక్కడైనా ఏదైనా ప్రతికూలత కనబడితే అక్కడ చింతనలో ఏదో గందరగోళం ఉన్నట్లు అర్థం చేసుకోవాలి. ఆ దోషాన్ని అన్వేషించగలిగితే సుఖమయ జీవితం కంటకప్రాయం కావడానికి కారణం తెలుస్తుంది. రాబోయే రోజులలో మనుష్యులు తమ చింతనను సరిచేసుకుంటారు. ఈనాడు కలతలకు గురిచేస్తున్న అన్ని సమస్యలను సహజంగానే అధిగమించడానికి సిద్ధపడతారు.**



## 7. యుగాంతర చేతనా కాంతి - విస్తరణ

చిన్న విత్తనం కొద్ది రోజులలోనే మహావృక్షంగా తయారవుతుంది. శిలాన్యాసం చిన్నదిగానే జరుగుతుంది. సమయానుగుణంగా పెద్ద భవనంగా తయారై నిలుస్తుంది. ఇది యుగ సంధి. ఈరోజు చిన్నదిగా కనబడేది ముందు ముందు సిద్ధార్థుడు జ్ఞానోదయం పొంది, బుద్ధునిగా మార్చిన ఒక విశాలకాయబోధివృక్షంలా తయారవుతుంది. దాని శాఖలు దేశ విదేశాలలో దివ్య జ్ఞాన సందేశాన్ని చేరవేస్తుంటాయి.

విత్తనం నాటే సమయం కొద్దిసేపే ఉంటుంది. వృక్షం అస్తిత్వం సుదీర్ఘకాలం స్థిరంగా ఉంటుంది. 1990 నుండి 2000 వరకు పది సంవత్సరాలు దున్నడం, నాటడం, పెంచడం, ఎరువులు – నీరు పెట్టడం, కాపలా కాయడానికి ఉపయోగిస్తాము. **21వ శతాబ్దం నుండి వాతావరణం మారిపోతుంది. దానితోపాటే పరిస్థితులలో కూడ భారీ మార్పు చోటు చేసుకుంటుంది. ఇదంతా విస్తరించడానికి ఒక శతాబ్దకాలం పడుతుంది 2000 నుండి 2099 వరకు జరిగే పరివర్తన చూసి అందరూ ఆశ్చర్యపోతారు.** 1900 లో ఎటువంటి పరిస్థితులుండేది, అవి ఎంత వేగంగా మారాయి, ఎలాంటిది ఎలా అయింది, ఇది సూక్ష్మదృష్టిగల ప్రతివారికి తెలుసు. సూక్ష్మదృష్టిలేనివారికి భూమి, ఆకాశం ఒకటిగానే కనిపిస్తుంది. రాబోయే రోజులు ఎంత ఆశ్చర్యకరమైన పరివర్తనలతో నిండి

ఉంటాయంటే, వాటిని చూసి ప్రజ్ఞావంతులు యుగం మారిందని తెలుసుకుంటారు. మానవశరీరం ఎప్పటి లాగానే ఉంది, అయితే మనసు, చింతన, దృష్టికోణం అసాధారణంగా మారాయని, సత్యయుగం తిరిగి వచ్చిందని చెప్పడంలో ఎటువంటి అత్యుక్తి ఉండదు. అలాంటి సమయం దాదాపు వచ్చేసిందని అనుభవపూర్వకంగా తెలుస్తుంది.

ప్రాచీన కాలంలో సమయగతి నెమ్మదిగా ఉండేది. పరివర్తన క్రమక్రమంగా జరిగేది. అయితే ఈసారి ప్రవాహం తుఫాను వేగంతో వచ్చింది. రెండువేల సంవత్సరాలలో జరగగలిగే కార్యం, కేవలం ఒక వంద సంవత్సరాలలోనే జరుగబోతోంది. నూతన శతాబ్దం నూతన పరివర్తనను తీసుకొని వేగంగా వస్తోంది.

1990 – 2000ల మధ్య సమయం భారీ గందరగోళానికి, అశాంతికి చెందినది. దానికి మానవీయ ప్రయత్నాలు సరిపోవు. దైవీశక్తి పెద్ద భూమికను పోషిస్తుంది. ఈ రోజులలో పూర్వం ఎన్నడూ చూడని వ్యవస్థ ఏర్పాటు జరుగుతుంది.

నర పశువులు, నరకీటకాలు, నరపిశాచాల్లా జీవించే వారినుండే అధిక సంఖ్యలో నవరత్నాలుగా కీర్తింపబడేవారు ఈ సమయంలో బయటకు వస్తారు. వీరి చింతన వ్యవహారం అసంఖ్యాకులను ప్రభావితం చేసేదిగా ఉంటుంది. దీని శుభారంభం శాంతికుంజ్ నుండే ప్రారంభించడమైనది.

యుగసంధి మహాపురశ్చరణ ఇక్కడ నుండే ప్రారంభమైంది.



దీని ఆధ్యాత్మిక స్వరూపం జపం, యజ్ఞం మరియు ధ్యానంగా ఉంటుంది. దీనిని ఆ ప్రక్రియలో వచ్చి చేరేవారు పూర్తిచేస్తారు. దానితోపాటు అయిదురోజుల విశిష్ట శిక్షణ సత్రాలు కూడా జరుగుతూ ఉంటాయి. సాధారణ శిక్షణలలో చెవులు, ముక్కు, కళ్ళే పనిచేస్తాయి. వీటి ద్వారానే విషయాలను మస్తిష్కానికి చేరవేయడం జరుగుతుంది. అక్కడ కొంత సమయం ఉండి తిరోహితము ❋ అవుతాయి. కానీ పైన చెప్పిన అయిదురోజుల శిక్షణా తరగతులలో కేవలం మాటలను ఇచ్చి పుచ్చుకోవడమే గాక ప్రాణశక్తి కూడ జోడించబడుతుంది. దాని ప్రభావం చిరకాలం స్థిరంగా ఉంటుంది. తన ప్రత్యేకతను చమత్కారమైనదిగా అద్భుతమైనదిగా సమాజానికి పరిచయం చేస్తుంది.

1990 వసంతపంచమి నుండి ఈ ఘనమైన శిక్షణ ప్రారంభమై 2000 సం॥ వరకు జరుగుతుంది. ఈ పది సంవత్సరాలు రెండు భాగాలుగా విభజించడం జరిగింది. 1995వ వసంతపంచమి రోజున ప్రజ్ఞాపీఠాలు, ప్రజ్ఞాకేంద్రాలన్నింటిలోనూ ఒక లక్షదీపకుండాల యజ్ఞం జరపాలని సంకల్పం. ఏ ప్రాంతంలో ఎంత పెద్ద కార్యాన్ని నిర్వహించాలనేది నిర్ణయించే ప్రక్రియ ఇప్పుడే ప్రారంభమైంది. ప్రథమ సోపానం 1995లో రెండవది 2000 లలో జరుగుతుంది. ఇక్కడ నిర్ణయించే ప్రాంతాలలోనే ఇవి జరుగుతాయి.

---

❋ **తిరోహితము : మాయమవ్వడం, అంతర్థానమవ్వడం.**

ఈ మహాయజ్ఞంలో రాబోయే అయిదు సంవత్సరాలలో నియమిత సాప్తాహిక సత్సంగాలు నిర్వహించేవారే యజమానులుగా ఉంటారు. ఈ ప్రణాళికల్లో దీపయజ్ఞములు, సామూహిక కీర్తనలు – పాటలు, నియమిత ప్రవచనాలు, యుగసాహిత్య స్వాధ్యాయం జరుగుతూ ఉంటాయి. స్వాధ్యాయాంలో చదువురాని వారు ఇతరులతో చదివించుకొని వినాలి. ఈ ప్రక్రియ నియమిత రూపంలో జరుగుతూ ఉంటుంది.

1995 నాటికి ఒక లక్ష యజ్ఞముల నిర్వహణ పూర్తయి ఉండవచ్చు. మిగిలిన ఒక లక్ష 2000 వరకు పూర్తవుతాయి. మొత్తం రెండుకోట్ల మంది దేవమానవులు వాటిలో పాల్గొంటారు. ఈ జరపవలసిన కార్యక్రమాలు వీటిలో పాల్గొన్నవారు తమ తమ సంపర్క ప్రాంతాలలో ఈ ప్రక్రియకి అగ్రపీఠం వేస్తారు. ఈ పది సంవత్సరాలలో శిక్షితుల ద్వారా అందరివద్దకు నవయుగ సందేశం చేరుతుంది. దీనికోసం యుగసాహిత్యరూపంలో ఇరవై పుస్తకాలు ప్రచురింపబడ్డాయి.

వాక్కు మరియు లేఖిని ద్వారా పది సంవత్సరాలలో జరిగే ప్రచార క్రాంతిని యుగాంతరీయ చైతన్యం, విశ్వంలోని మూల మూలలకు చేరవేస్తుంది. అలాంటి నిర్ణయం, సంకల్పం ఈ రోజులలోనే తీసుకోబడింది.



## 8. రాబోయే రోజులలో చేయవలసినది

ఈ జీవన రూపంలోని దుర్లభ బ్రహ్మకమలంలో దాదాపు 80 పుష్పాలు వికసించాయి. సంజీవనీ మూలికలు ఒకదాని తరువాత ఒకటి తరంగాలుగా శోభాయమాన పుష్పాలు వికసిస్తూ ఉండే ఒక గొప్ప అధ్యాయం పూర్తవుతూ వచ్చింది. లోతుగా పర్యవేక్షించిన తరువాత జరిగిపోయినదంతా గర్వం, గౌరవం, ఆనందం, ఉల్లాసాలు అనుభవించదగ్గదిగా ఉన్నదని ద్యోతకమవుతోంది. అప్పజెప్పిన పని, పంపించబడిన ప్రయోజనం అన్నీ క్రమబద్ధంగా జరుగుతూ వచ్చాయి. మురిపాన్ని, లాలనను వర్షింపజేసే స్థాయిలో పూర్తవుతూ వచ్చింది. ఇది సంతోషించవలసిన విషయమే అని చెప్పవచ్చు. మారుతున్న యుగానికి బీజాలు వేయడం నుండి, బీజాంకురం రావడం, నీళ్ళు, ఎరువు పెట్టడం, నయనానందకరమైన పచ్చదనాన్ని కాపాడుతూ ఉండే అవకాశం లభిస్తూ వచ్చింది. దీనిని ఈశ్వరుని మహిమాన్విత దయ అనే చెప్పాలి.

సూత్ర సంచాలకుని ఈ జీవన ప్రథమ అధ్యాయం ముగిసింది. ఇది కంటికి కనిపించేరూపం. చూసినవారంతా నాటినదే కోసుకోవడం అనే సిద్ధాంతాన్ని ఆచరించామని ఒకే ఒక్క అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజం అనే పొలంలో నాటిన సత్ప్రవృత్తుల విత్తనాలు సూత్రసంచాలకుని జీవితంలో మొలకెత్తి, పెరిగి విశాలమైన ఉద్యానవనంగా అందరి ముందుకు వచ్చింది. ఈ జీవనచర్య ద్వారా

ఈ ఆదర్శాలే ఇతరులకు కూడ అనుకరణీయమని అందరికీ చెప్పబడింది. ఈ మార్గంలో వెళ్ళడం సులభము, సుఖప్రదం కూడా. పదభ్రష్టులు కాకపోతే ఈ మార్గం అత్యంత మంగళమయం ప్రేరణాప్రదం అయింది. ఆధ్యాత్మిక జీవనం ఆది నుండి కఠినం అనే చెప్పబడుతోంది. అయితే జీవన-సాధన ద్వారా ఇది అందరికీ సులభము, సుఖమైనదే కాక నీతి సమ్మతమైనది అని కూడా నిరూపించబడుతూ వచ్చింది.

గడిచిన రోజులలో దృశ్యశరీరముతో, పరోక్ష శక్తి మార్గదర్శనంలో చేసినదంతా అందరిముందూ ఉన్నది. సాధన ద్వారా ఆత్మపరిశుద్ధత, యుగసాహిత్య సృష్టి, లక్షలాది శాఖల స్థాపన, సమర్థ సహాయకుల వికాసం, లోకసేవికుల నిర్మాణం, యుగసంధి శిలాన్యాసం మరియు ఆలోచనా విప్లవసూత్ర సంచాలన లాంటి ఎన్నో విలక్షణ కార్యాలు ప్రజలు తమ కళ్ళతో చూశారు. ఇదంతా శరీరంద్వారా జరిగిన గతివిధుల సంక్షిప్త పరిచయం. పరిజనులకు తెలియనివి సమయం వచ్చినప్పుడు విదితమవుతుంది. ఈ కారణంగానే దీనిని ప్రకాశింపజేయలేదు. ఎందుకంటే తర్వాత వారికి అన్వేషించడానికి కొంత శేషాన్ని ఉంచాలి కదా?

**ఇప్పుడు జీవితము యొక్క రెండవ అధ్యాయం ప్రారంభమవుతుంది. ఇప్పుడు జరుగబోయేది ఇంకా గొప్పదిగా, విలువైనదిగా భావించవచ్చు. స్థూలమే గాక సూక్ష్మ, కారణ శరీరాల అస్తిత్వాన్ని ఆధ్యాత్మికవేత్తలు చెబుతూనే వచ్చారు. వాటికి స్థూల శరీరం**



**కన్నా అసంఖ్యాక రెట్ల అధిక శక్తి ఉంటుందని చెప్పబడింది. ఒక శతాబ్దం వరకు వాటినే ప్రయోగించాలి. ఈ కార్యం 1990వ వసంతపంచమి నుండి ప్రారంభించబడుతుంది. ఇక్కడ నుండి 2000 వరకు పది సంవత్సరాలు యుగసంధి సమయం. ఈ సమయంలో జరిగే గతి విధులన్నీ శాంతికుంజ్ హరిద్వార్ ద్వారానే జరగడం పరిజనులందరూ చూస్తారు.**

ఈ రోజులలోనే యుగచేతనా విస్తరణ జరుగుతుంది. భారతదేశపు మారుమూలప్రాంతాలలోను, విదేశాలలోను భారతీయ విశిష్ట జనుల ద్వారా యుగసంధి స్వరూపం విస్తరింపజేయబడుతుంది. ఇందుకు ఏ ఆధ్యాత్మిక సాధన, రచనాత్మక క్రియాకలాపాలు అవసరమవుతాయో వాటి విస్తరణ కూడా ఈ రోజులలోనే జరుగుతుంది. ఈ పని సూక్ష్మశరీరం ద్వారా పూర్తవుతుంది. స్థూలశరీరం దీనికి ముందే వదలివేయబడి ఉంటుంది. స్థూలశరీర విధివ్యవస్థలో సమయం అధికంగా ఖర్చవుతుందనేది స్పష్టం. అయితే సూక్ష్మశరీరం ఎటువంటి ఝంఝూటం లేకుండా విశాల క్షేత్రంలో తన కార్యాన్ని వేగంగా చేస్తూ-చేయిస్తూ ఉంటుంది.

కారణ శరీర శక్తి చాలా పెద్దది. దాని కార్యక్షేత్రం కూడా పెద్దదే. అదృశ్య జగత్తులో జరుగుతున్న దానిలో కలగజేసుకుని మార్చగలిగే శక్తి, సామర్థ్యం కూడా కారణ శరీరంలో ఉంటుంది. 21వ శతాబ్దంలో అనేక అనర్థాలతో పోరాడవలసివస్తుంది. స్థూలశరీరానికి, సూక్ష్మ శరీరానికి సాధ్యం కాని ప్రయత్నాలు ఎన్నో చేయవలసి వస్తుంది.

బ్రహ్మీచేతనతో కలిసిన దివ్య కారణశరీరం మాత్రమే అద్భుతం, అలౌకికం అని చెప్పుకునే కార్యాలను చేయగలదు.

ఈ ప్రస్తుత యుగపరివర్తన వేళలో ఈ గొప్పకార్యం కోసం మనముందుకు వచ్చే సౌకర్యాలన్నీ అదృశ్య జగత్తునుండే ఉద్భవిస్తాయి. అదృశ్యం నుండి దృశ్యగతి విధులు బయల్పడతాయి. చేయవలసినదంతా బ్రాహ్మీ చేతనతో కలిసి కారణశరీరం మాత్రమే చేయగలుగుతుంది. 21వ శతాబ్దంలో ఇలాంటి పరివర్తనే జరుగుతుంది. అయితే అది ఎలా జరుగుతున్నది? ఎవరు చేస్తున్నారు అనేది తెలియదు. ఎందుకంటే గత రెండువేల సంవత్సరాల గందరగోళం అంతా వంద సంవత్సరాలలోనే సరిచేయాలి. అందువలన మార్పు యొక్క గతివిధులు కూడా తమ చరమస్థాయిని చేరుకుంటాయి. ఇది సామాన్యసాధన, ప్రయత్నాల ద్వారా సాధ్యం కాదు. ఇందుకోసం విశిష్ట ప్రయత్నాలు అనివార్యం. ఈ కారణంగానే సూత్రసంచాలకులు ప్రత్యక్షంగా కలవడం ఆపి వేసి కారణశరీరంలో వ్యాపించియున్న శక్తి ద్వారా ఇదంతా పూర్తిచేయడానికి వసంతపంచమి నుండి నిర్ణయించుకున్నారు. వైజ్ఞానికులు లేదా దార్శనికులు ఏదైనా విశేష మహత్వపూర్ణ భౌతిక కార్యాన్ని చేయవలసినప్పుడు స్థూల సంపర్కం ఆపుతారు. చేతనాస్థాయిలో చేసే గొప్పకార్యాలకోసం స్థూలసంపర్కాన్ని వదలడం ఇంకా ఎక్కువ అవసరమవుతుంది. అందువలన ఇలా నిర్ణయించవలసి వచ్చింది.



## 9. యుగ-అవతరణ ప్రక్రియ

బావిలో కప్పలాగా, మేడిపండులాగా ఎవరి అహం ఉంటుందో, స్వార్థం, విలాసం, అహంకారమే అంతా అనుకుంటారో, వారి శరీరరచన మాత్రమే మనిషిది. పొట్టనింపుకోవడం, పిల్లల్ని కనడం క్రిమికీటకాలకు కూడా వచ్చు. ఆ పరిధిలోనే సంచరించే వారు పేరుకు మాత్రమే మనుష్యులే అయినా, వాస్తవానికి వారు క్రిమికీటకాలు లేదా నరపశువులలాంటి వారు. అలాంటివారి బాహుళ్యం ఎక్కువైనప్పుడు దానిని నరకసామ్రాజ్యం లేదా కలియుగం వచ్చింది అని చెప్పుకోవచ్చు.

ఈ రోజులలో సుఖసౌకర్యాల కొరతలేదు. కాని మానవ శరీరంలోని చైతన్యస్థాయి దుర్గతిపాలైంది. ఇలా జరిగినప్పుడల్లా వ్యక్తులమీద, సమాజం మీద ఆపదలు, పతన పరాభవాల పరంపర దాడి చేస్తుందని తెలుసుకోవాలి. ప్రస్తుతం ప్రతిరంగంలోను, కనిపిస్తున్న అసంఖ్యాక సమస్యలకు కారణం ఒకటే. మానవ శరీరం మీద శ్మశాన ప్రేతాలు ఆధిపత్యాన్ని సాధించాయి. అవి కట్టుబాట్లను ఉల్లంఘించి, నిషిద్ధమైన వాటిని అభ్యసించడం ప్రారంభించాయి. వర్తమాన దీన, హీన పరిస్థితులకు కారణం ఒకటే. మనం ఏదైతే నాటుతామో అదే కోసుకుంటాము.

ప్రస్తుత పరిస్థితులను ఒక్క వాక్యంలో విశ్లేషించవచ్చు. జనసముదాయములో ఒక పెద్దభాగం భ్రష్టచింతన, దుష్టఆచరణలో పడిపోయింది. కామకోరికలు, తృష్ణలను తీర్చుకునే స్వార్థసాధనలోనే పడికొట్టుకుంటున్నారు. ఈ సురదుర్లభమైన శరీరం ఎందుకు లభించింది

అన్న విషయంమీద ధ్యాసేవారికి కలగడంలేదు. చెడు నడవడికతో లోకులు భ్రమితులై, కష్టాలను అనుభవిస్తూ, ఇతరులను పడగొట్టే పాపపుంజాలను నెత్తికెత్తుకుంటున్నారు. ఈ పరిస్థితి కొనసాగినంత వరకూ దుర్గతిని అనుభవించక తప్పదు.

కాలం మారుతోంది. చీకటి పలాయనం చిత్తగిస్తోంది, ప్రభాతం ఉదయిస్తోంది. దీనికి, లోకులు తమను తాము మార్చుకోవడమే కారణంగా నిలవబోతోంది. స్వభావంలో మార్పు తెచ్చుకుంటారు. పడిపోవడం, పడగొట్టడం బదులు నిలబడి, నిలబెట్టే రీతిని, నీతిని సొంతం చేసుకుంటారు. పతన స్థానంలో ఉత్థానమార్గాన్ని ఆచరిస్తారు. ఇదే నవయుగం. ఇదే సత్యయుగం. అది ఇప్పుడు అతి దగ్గరగా వస్తూ ఉన్నది.

భగవంతుడు తన కార్యాన్ని ఎవరో మహామానవులు, దేవదూతల ద్వారా చేయిస్తూ ఉంటాడు. ఇప్పుడు కూడా అదే జరగబోతోంది. మానవ శరీరంలో ప్రతిభావంతులైన దేవదూతలు రాబోతున్నారు. వారి గుర్తింపు ఒకటే-తమ సమాయాన్ని అధికంగా భగవంతుని ప్రేరణలకే వెచ్చిస్తుంటారు. శరీరం ఎంతో కొంత సాధనను ఆర్జిస్తుంది. నరపశువులు దానిని తమ కోసమే ఉపయోగించుకుంటాయి. **కానీ దేవమానవుల స్వభావం ఎలా ఉంటుందంటే తమ సంపాదనలో అతితక్కువ భాగాన్ని తమ కోసం ఖర్చుచేసుకుని, మిగిలిన భాగాన్ని పరమార్థ ప్రయోజనాల కోసం వెచ్చిస్తూంటారు. నవయుగ ప్రధాన స్వరూపం - ప్రజల మానసిక సంస్కరణ. ఇదే ఈనాటి సాధన, పుణ్యపరమార్థం మరియు ధర్మధారణ. దీనికోసం ఎవరు ఎంత**



**సమయాన్ని, సాధనాలను వినియోగిస్తూ కనిపిస్తారో వారి ద్వారానే భగవంతుడు తన అభీష్టకార్యాన్ని చేయిస్తున్నాడని భావించాలి.**

**నవయుగ ఆగమనం - అవతరణ దగ్గరలోనే ఉంది. దీనిని సృష్టికర్త ఎవరిద్వారా పూర్తి చేయాలనుకుంటున్నాడో తెలుసుకోవాలంటే ఈ యుగ అవతరణ శ్రేయస్సును తన పనిలో నిమగ్నమైన వారికే బహుమతిగా ఇవ్వబోతున్నాడని అర్థం చేసుకోవాలి. అలాంటి వారినే అదృష్టవంతులు మరియు నిజమైన భగవద్భక్తులుగా గుర్తించాలి.**

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 10

# నూతన సృష్టికి మహాకాలుని ప్రణాళిక

ప్రథమ ముద్రణ : **2000 ప్రతులు**

**2008 - ఉగాది**

మూల్యము :

.

ప్రకాశకులు : హిందీ: **యుగనిర్మాణయోజన, గాయత్రీ తపోభూమి**, మథుర

ముద్రణ మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)

2.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)

3.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)

4.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)

5.సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)

6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)

7.జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)

8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)

9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)

10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)

11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)

12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)

13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)

14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్ధసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్ధ్ సాధనా)

15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)

16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)

17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)

18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)

19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)

20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)